## అమరజీవి చిరస్మరణీయుడు - ఎంపీడీవో కుసుమకుమారి

బల్లికురవ, మార్చి 16, ప్రభాతవార్త



ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం చేసి, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, గాంధీయవాదిగా స్వాతంత్ర సమరయోధుడిగా సేవలు అందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అధికార యంత్రాంగం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుసుమకుమారి మాట్లాడుతూ చిత్తశుద్ధి, క్రమశిక్షణ, ఆత్మ నిగ్రహం లాంటి సుగుణాలను అందిపుచ్చుకొని, తాను నిర్దేశించుకున్న లక్ష్యం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. చిన్న తనంలోనే తండ్రిని, అన్నను, ఆ తరువాత భార్యను కోల్పోయి, తల్లి పోషణలో ధర్మ సంస్థల ఆర్థిక సాయంతో , అత్యున్నత విద్యను అభ్యసించిన ఘనత శ్రీరాములది అన్నారు. మహాత్మాగాంధీ స్థాపించిన సబర్మతి ఆశ్రమంలో చేరి, సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని, బాపూజీతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించిన ఘన పాటి శ్రీరాములు అన్నారు. 1951 మార్చి 16న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, ఆరోగ్యం క్షీణించగా వినోబా భావే జోక్యంతో 35వ రోజున విరమించారని, తిరిగి మరల భాషా ప్రయుక్త రాష్ట్రాల స్థాపన కోరుతూ 1952 అక్టోబర్ 10న మద్రాసులో దీక్ష ఆరంభించి, 51ఏళ్ల వయసులో 1952 డిసెంబర్ 16న ఆయన ప్రాణ త్యాగంతో ఆంధ్రదేశం అట్టుడికి పోయింది అన్నారు. ప్రత్యేక ఆందోళన కార్యక్రమాల తదనంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని కుసుమకుమారి అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, ఏవో పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు అమరజీవికి ఘన నివాళులర్పించారు.

## అథ్లెటిక్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు

సీఎస్‌పురం,మార్చి 16, ప్రభాతవార్త



పశ్చిమ గోదావరి జిల్లా వెంకట రామన్న గూడెంలో గల డాక్టర్ వైస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో సీఎస్‌పురం కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మూడవ సంవత్సరం చదువుతున్న ఎం.విష్ణు పరుగు పందెంలో 400, 200,100 మీటర్స్‌లో మొదటి బహుమతి అలాగే లాంగ్ జంప్, హైజంప్‌లో మూడవ బహుమతి సాధించి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచాడు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం చదువుతున్న చరణ్ తేజ, 400 పరుగు పందెంలో మొదటి బహుమతి, 200, 100 మీటర్స్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. నాలుగవ సంవత్సరం చదువుతున్న పవన్ హైజంప్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ కే.ధనుంజయరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనపరిచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన విద్యార్థులకు విద్యాసంస్థల వ్యవస్థాపకులు,కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు,కళాశాల చైర్మన్ కేవీ ప్రకాష్‌రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ

మార్టూరు, మార్చి 15, ప్రభాతవార్త

మార్టూరులోని హైస్కూల్, రాయల్ కాలేజీ, ద్రోణాదుల హైస్కూల్ మూడు పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్ పరిశీలించారు. మండలంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలలో కలిపి మొత్తం 913 మంది విద్యార్థులకు గాను 907 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళి

మార్టూరు, మార్చి 16, ప్రభాతవార్త




రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో వలపర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర అప్పట్లో ఆయన చేసిన పనులు తోటకూర వెంకట నారాయణ మాస్టర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్టూరు రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇలాంటి జయంతి వేడుకలు జరుపుకోవడం వారిని స్మరించుకోవడం చాలా మంచి కార్యక్రమంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు రొటీరియన్ చింతల సుబ్బారావు, కందిమల్ల రవిబాబు, మాజీ అధ్యక్షులు గల్లా సాంబశివరావు, తోటకూర వెంకట నారాయణ, స్కూల్ టీచర్స్ పాల్గొని విజయవంతం చేశారు. తదనంతరం 200 పైగా బాల బాలికలకు బిస్కెట్లు, చాకెట్లు చిన్నారులకు పంపిణీ చేశారు.

## కన్నడిగుల ఆడబిడ్డకు చీర సారెలతో పాదయాత్ర

**- నల్లమల అరణ్య మార్గంలో భక్తుల ఆరాధ్యనాత్మక ప్రయాణం**

పెద్దదోర్నాల, మార్చి 16, ప్రభాతవార్త



మహా పుణ్యక్షేత్రం శ్రీశైలంలో కొలువైయున్న శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారిని కన్నడ భక్తులు తమ ఆడ బిడ్డగా భావించి అపారమైన భక్తి విశ్వాసాలతో పాదయాత్రగా తరలిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు చీలు, సారెలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా సిద్ధమైన నల్లమల అరణ్య మార్గంలో నడుచుకుంటూ శ్రీశైలాన్ని చేరుకుంటున్నారు. నల్లమల అటవి మధ్య సాగుతున్న ఈ పాదయాత్ర భక్తి పరవశాన్ని కలిగిస్తోంది. చిన్నారులు, మహిళలు వృద్ధులు సహాయ కుటుంబ సమేతంగా పాదయాత్రలో పాల్గొంటూ భక్తి గీతాలు పాడుతూ ముందుకు సాగుతున్నారు. తమ ఇంటి ఆడ బిడ్డను చూసేందుకు వెళ్తున్నట్లుగా భావించి చీర, సారెలను కానుకగా తీసుకెళ్తున్నారు. భక్తులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీ భ్రమరాంబ దేవి తమకు ఆడ బిడ్డ లాంటిదని భావించి ప్రతి సంవత్సరం ఈ విధంగా పాదయాత్రగా వచ్చి అమ్మవారికి చీర, సారెలు సమర్పించడం సంప్రదాయమని తెలిపారు. ఈ ప్రయాణం కేవలం ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాకుండా భక్తి, సాంప్రదాయం, సంస్కృతిని ప్రతిబింబించే విశిష్టమైన ఆచారంగా నిలుస్తోంది. అడవిలో దారుల్లో కష్టాలను లెక్కచేయకుండా భక్తులు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ శ్రీశైలాన్ని చేరుకుంటున్నారు. మార్గమధ్యంలో ఈ పాదయాత్రను చూసిన స్థానికులు భక్తుల నిబద్ధతను ప్రశంసిస్తున్నారు.అమ్మవారిపై ఉన్న ఈ భక్తి భావం చూసిన వారందరిని ఆధ్యాత్మికంగా ఆకట్టుకుంటుంది. ప్రతి సంవత్సరం ఇలా వేలాది మంది కన్నడ భక్తులు నల్లమల అరణ్య మార్గం గుండా పాదయాత్రగా వచ్చి శ్రీ భ్రమరాంబ దేవిని దర్శించుకోవడం విశేషంగా నిలుస్తోంది.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆపాలి

**- యుద్ధం వద్దు, శాంతి కావలి.. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ దర్శిలో సీపీఎం నిరసన**

దర్శి, మార్చి 16, ప్రభాతవార్త



ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆయిల్ నిక్షేపాలను దోచుకోవడం కోసమే అమెరికా యుద్ధం చేస్తుందని సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. సోమవారం దర్శి గడియారస్తంభం సెంటర్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి కావాలి నిరసనలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై ఏకకాలంలో బాంబుల వర్షం కురిపించాయని ఆరాన్ సుప్రీం నేతని హత్య చేశాయని, పాఠశాలపై బాంబులు వేసి 170 మంది పిల్లలను బలి తీసుకున్నాయని, అమెరికా- ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధంలో 3వేల మందికి పైగా ఇరాన్ పౌరులు చనిపోయారని సీపీఎం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు యుద్ధాలను ఆపాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శులు కేవీ పిచ్చయ్య, ఉప్పు నారాయణ, తాండవ లక్ష్మీ, కొమరగిరి కోటేశ్వరరావు, ఎం.యలమందారెడ్డి, గర్నిపూడి జాన్, సామ్యేల్, గోగు వెంకయ్య, ఉప్పు మోహన్‌రావు, అంజిబాబు, రంగమ్మ, పద్మావతి, కోటయ్య, నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి

దర్శి, మార్చి 16, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు దర్శి వైఎస్సార్‌సీపీ పార్టీ ఆఫీసులో కిశే పొట్టిశ్రీరాములు జయంతిని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య మహిళలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు కొల్లా భాస్కర్, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరు బాబురావు,ఇత్తడి దేవదానం, గర్నిపూడి సామ్యూల్,కొడవటి జాన్,దేవత గుప్తా, మారం ఇంద్రసేనారెడ్డి, బొమ్మిరెడ్డిలక్ష్మీరెడ్డి,సముద్రాల సుబ్బయ్య,పానుగంటి వెంకటకోటేశ్వరరావు, సముద్రాల సత్యనారాయణ, అచ్యుత సత్యనారాయణ, దేవతి ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం

ముండ్లమూరు, మార్చి 16, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలంలోని నూజెళ్లపల్లి గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు మాట్లాడుతూ రైతన్న మీ కోసం వారోత్సవాలు మార్చి 16,17,18,23,24,25వ తేదీల్లో మొత్తం ఆరు రోజులు పాటు ఈ రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా రైతులందరూ ఈ యొక్క రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయశాఖ సలహాలు సూచనలు పాటించి రైతు సమస్యలను తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, వ్యవసాయ సిబ్బంది రాజ్యలక్ష్మీ, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

### రామచంద్రాపురం గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం

దర్శి, మార్చి 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అలాగే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంన్నాయుడు పిలుపు మేరకు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో దర్శిమండలం రామచంద్రాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలిసి రైతన్న మీ కోసం అలాగే దర్శి మండల వ్యవసాయాధికారి రాధా మాట్లాడుతూ రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతులు పాటించాల్సిన కొన్ని విషయాలు వివరించారు. వీటిలో ముఖ్యంగా నీటి భద్రత. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి మండల వ్యవసాయాధికారి రాధా, పంచాయతీ సెక్రటరీ హరిత, సహకార సంఘాల తరుపున కొండేటివెంకట్ నరసయ్య, సుధాకర్, కోటేశ్వరమ్మ, నారాయణ, శ్రీజ, నాసరయ్య, సంబందిత శాఖ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ టీకాలు - ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ముండ్లమూరు, మార్చి 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్వికల్ క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా 14-15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక మారెళ్ల ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించగా, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు తమ ఆరోగ్యాన్ని రక్షించేందుకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్న వయసులోనే ఈ టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని వైద్యులు తెలిపారు. అర్హత గల అన్ని బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మారెళ్ల వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మధు శంకర్‌లు సూచించారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్

ముండ్లమూరు, మార్చి 16, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు నలుమోలు కోటేశ్వరరావు - సుశీల కుమారుని వివాహ వేడుక సందర్భంగా సోమవారం వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు శ్రీనివాసరావు, జయశ్రీ కావ్య వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. వారితో పాటు శ్రీహర్షిని కాలేజీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండలంలోని వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు, మక్కెనవారిపాలెం గ్రామ టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముండ్లమూరులో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

ముండ్లమూరు, మార్చి 16, ప్రభాతవార్త

ముండ్లమూరులో సోమవారం జరిగిన తెలుగు పరీక్ష ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించబడిందని ఎంఈఓ 1,2 షేక్‌కాలేషా వలి,నూనె వెంకట సుబ్బయ్య తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లుగా వారు తెలిపారు.ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రెండు సెంటర్లలోమొత్తం419మందివిద్యార్థులను కేటాయించగా,412మంది విద్యార్థుల పరీక్షకు హాజరయ్యారు. ఏడు మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు.జరిగిన పరీక్షలను తన్నీరు బాలాజీ, ఎంఈఓ -2 టంగుటూరు స్క్వాడ్ అధికారిగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని వారు తెలిపారు.

### పరీక్షా కేంద్రాలను గ్యాస్ గూడెంని పరిశీలించిన ఆర్డీవో జాన్సన్

దర్శి, మార్చి 16, ప్రభాతవార్త



దర్శిలో సోమవారం నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలని స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ నందు పరిశీలించి ఆర్డీవో ఎస్.జాన్సన్.అక్కడ ఉన్నటువంటిమౌలిక సదుపాయాలను అందుబాటు లో ఉన్నాయా లేవా అని విద్యార్థులకు మంచినీరు అందించాలని తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.అనంతరం దర్శి లోని అద్దంకి రోడ్డులో ఉన్న స్నేహ ఇండియన్ గ్యాస్‌ని పరిశీలించి రికార్డులు పరిశీలించారు. ప్రజలకు వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, వీఆర్వో ఆర్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## దర్శిలో 1498 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు

దర్శి, మార్చి 16, ప్రభాతవార్త

దర్శి మండలంలో సోమవారం పదవ తరగతి మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం టౌన్ పరిధిలో పది పరీక్ష కేంద్రాలని ఏర్పాటు చేయగా ఈ పరీక్షా కేంద్రాల్లో 1516 మంది విద్యార్థులకు కేటాయించగా, వీరిలో 1498 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 18 మంది ఆబ్సెంట్ అయ్యారు. అదే విధంగా ఓపెన్ పదవ తరగతి పరీక్షలు సోమవారం రోజు ప్రారంభమయ్యాయి. మొత్తం నాలుగు సెంటర్లు ఓపెన్ పదో తరగతి పరీక్షలకు కేటాయించగా, మొత్తం 340 మందిని ఈ పరీక్షా కేంద్రాల్లో కేటాయించగా, 228 మంది విద్యార్థులు హాజరయ్యారు. 112 మంది ఆబ్సెంట్ అయ్యారు. ఈ పరీక్షా కేంద్రాలని దర్శి మండల విద్యాశాఖాధికారులు మాలకొండయ్య, రమాదేవిలు పరిశీలించారు. అన్ని పరీక్ష కేంద్రాలని పరిశీలించి సక్రమంగా జరిగే విధంగా చూశారు.

## పొట్టి శ్రీరాములు జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ఉపకులపతి ప్రొఫెసర్ డివియర్ మూర్తి**

ఒంగోలు, మార్చి 16, ప్రభాతవార్త



ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి అధ్యక్షత వహించినారు వారు ఉపన్యసిస్తూ పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరయోధునిగా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅవతరణ గావించిన వ్యక్తిగాను వీటితో పాటు వారి యొక్క ఆదర్శవంతమైన జీవితాన్ని విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ D V R మూర్తి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అంటే నిస్వార్థపరులు పోరాటపటమ గలిగినటువంటి మరియు నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తులు పదిమంది ఉన్న భారత స్వాతంత్రాన్ని ముందే తీసుకువచ్చే వారమని మహాత్మా గాంధీ వారి యొక్క పోరాటపటమును గుర్తించి ప్రశంసించారు మరొక విశిష్ట అతిథి విశ్వవిద్యాలయ రిజిస్టర్ హరిబాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష వల్లనే భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పడినాయని వాటిలో ముఖ్యంగా తమిళనాడు కేరళ గుజరాత్ పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలు ఏర్పడి దేశ సమైక్యతకు రాష్ట్రాల ఐక్యతకు దేశభౌగోళిక సారూప్యతకు పరోక్షంగా నాంది పలికాయని పేర్కొన్నారు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఉపన్యాసం దళితుల కోసం ఆలయ ప్రవేశానికి నిరాహార దీక్షలు ఉద్యమాలు చేపట్టారని వారి యొక్క త్యాగ జీవితము పోరాటశీలత దృఢసిత్తము నిర్వార్ధ స్వభావము నేటి విద్యార్థిని విద్యార్థులు మరియు యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రొఫెసర్లు ప్రొఫెసర్ జి.రాజామోహన్ జి.సోమశేఖర భారతీదేవి పద్మజ మొదలగు వారు పాల్గొన్నారు కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేసినారు .

### గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం ద్వారా నిలిచిపోయిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

సంతనూతలపాడు, మార్చి 16, ప్రభాతవార్త



సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో జాతీయ నాయకులు గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల బేస్ దిమ్మలను గుర్తు తెలియని వాహనదారుడు ఢీకొట్టడంతో దెబ్బతిది. దీని వల్ల సోమవారం నాడు జరిగే పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా గత రెండు రోజుల క్రితం ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. సీసీ కెమెరాలు ద్వారా దీనిపై పోలీసు శాఖ గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## తహసీల్దార్ కార్యాలయాని సందర్శించిన ఆర్డీవో

తాళ్లూరు,మార్చి 16, ప్రభాతవార్త



స్థానిక తహసీల్దార్ కార్యాలయాని సందర్శించి,పలు రికార్డులను అద్దంకి ఆర్డీవో జాన్సన్ సోమవారం పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ లేకుండా పనులు త్వరగా పూర్తి చెయ్యాలని వీఆర్వోలకు సూచించారు. బీల్వోలు కూడ పెడింగ్ అప్లికేషన్ విషయంలో స్పష్టంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు,రీ సర్వే డీటీ ప్రశాంత్, ఆర్ఐ సుధీర్,వీఆర్వో చంద్రశేఖర రావు, సిబ్బంది చందు ఉన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

మార్కాపురం, మార్చి 16, ప్రభాతవార్త





అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పలకలు, ప్యాడ్లు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ నివాసి, మార్కాపురానికి చెందిన బీజేపీ మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చా ట్రెజరర్ బొంతల కృష్ణ, ఆయన సతీమణి కుసుమాంబ ఆధ్వర్యంలో నిర్వహించారు. తమ తల్లిదండ్రులు బొంతల చెంచయ్య, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆదియోగి ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు, బిస్కెట్లు అందజేయగా, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, ప్యాడ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్వీట్లు కూడా పంచిపెట్టారు.ఈ కార్యక్రమంపై పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవిశేఖర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి దేవి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి బొంతల కృష్ణ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు, పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

## రూ.20 లక్షలతో కంభం బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

**- మార్కాపురంలో ట్రాఫిక్ నియంత్రణకు కొత్త సిగ్నల్స్**

మార్కాపురం, మార్చి 16,ప్రభాతవార్త



మ ర్కాపురం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం కంభం బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను సోమవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా పెరిగిందన్నారు. పోలీస్ శాఖ అభ్యర్థన మేరకు రూ.20 లక్షల వ్యయంతో కంభం బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, సిగ్నల్స్‌ను గౌరవించాలని సూచించారు. క్రాస్ లైన్ దాటడం వంటి చర్యలు చేయకుండా జాగ్రత్తలు పాటిస్తే పట్టణంలో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించవచ్చని అన్నారు.

## త్యాగానికి స్ఫూర్తిగా పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

సింగరాయకొండ, మార్చి 16,ప్రభాతవార్త





ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తికి గుర్తుగా అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని రైల్వే రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అమరజీవి 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గీతా మందిరంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరిగిన పొట్టిశ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించారు.అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజన జరిగినా ఆయన ఆశయాలను మరువకూడదన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా అమరావతిలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల విస్తీర్ణంలో ఈ విగ్రహాన్ని తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు. తెలుగు భాష కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని మంత్రి పేర్కొన్నారు.ఆయన ఆశయాలను తెలుగు ప్రజలందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం కందుకూరు రోడ్డు మినీ బైపాస్ రోడ్ సమీపంలోనిఎస్సీ హాస్టల్లో జరుగుతున్న మరమ్మత్తుల పనులనుమంత్రిస్వామిస్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ శ్రీ లక్ష్మీ,ఎంపీడీఓ డి.జయమణి,మండల పార్టీ అధ్యక్షుడు ఎం. బ్రహ్మయ్య,ఆర్యవైశ్య నాయకుడు కొత్తూరు రంగానాయకులు,సోమరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం సుబ్రహ్మణ్యం,మైనార్టీ నాయకుడు షేక్ సంధాని, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీమ్,నాయకులు చీమకుర్తి కృష్ణ చైతన్య,సాదం బ్రహ్మయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు క్యాన్సర్ నివారణ టీకాలపై అవగాహన

సింగరాయకొండ, మార్చి 16, ప్రభాతవార్త



గురుకుల పాఠశాల విద్యార్థినీలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ టీకాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్నట్లు వైద్య అధికారి డాక్టర్ షేక్ ఆయేషా తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలు ఉన్న ఐదుగురు విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించి మందులు ఇచ్చారు.ఎండల తీవ్రత కారణంగా వచ్చే వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే 14 నుంచి 15 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సర్వైకల్ క్యాన్సర్ ముప్పును నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ టీకాలు అందిస్తున్నట్లు వివరించారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, పీరయ్య, కూనపురెడ్డి రాజమ్మ, మాధవి, విజయలక్ష్మి, రాధా, ఎంఎల్హెచ్‌పి శిరీష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజల దాహార్తి తీర్చే పోలీసుల సేవలు అభినందనీయం : ఎస్పీ హర్షవర్ధన్ రాజు

సింగరాయకొండ, మార్చి 16, ప్రభాతవార్త





వేసవిలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవ దృక్పథంతో సింగరాయకొండ పోలీసులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. సోమవారం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, పాదచారులు, ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లుకు, పట్టణ ప్రజలకు చల్లటి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎండల ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సింగరాయకొండకు వచ్చే గ్రామాల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజా సంరక్షణే ధ్యేయంగా సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ట్రంకు రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు సంబంధించి పోలీసులు తీసుకుంటున్న చర్యలను గురించి సీఐను అడిగి తెలుసుకున్నారు.పనులు పూర్తయ్యేంతవరకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య,ఎస్సై మహేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

7_7.qxd 3/17/2026 12:38 AM Page 1



# రైతన్నా మీ కోసం వారోత్సవాల కార్యక్రమం



**త్రిపురాంతకం, మార్చి 16,ప్రభాతావార్త**
ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రైతుతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పర్చుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతన్నా మీకోసం వారోత్సవాలు" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు తలపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు త్రిపురాంతకం మండలంలోనీ అన్ని గ్రామలల్లో ప్రతి రైతు ఇంటివద్దకు వెళ్ళి అన్నదాత సుఖీభవ పథకం గురించి మూడు విడతల కలిపి రూ.20వేలు రైతులుకు ప్రభుత్వం అందించిన డబ్బులు గురించి వివరిస్తూ వ్యవసాయనికి సాంకేతికథను జోడించి అదునాతన పద్ధతులను రైతులకు వివరించటం జరిగింది. ఈ క్రమంలో సోమవారం నాడు ముడివేముల గ్రామంలో మండల తహసీల్దార్ మరియు మ్యాజిస్ట్రేట్ విజయభాస్కర్, మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి, టీడీపీ అధ్యక్షుడు మేకల వలరాజుయాదవ్, డిసి దేవినేని చలమయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు ఖరీఫ్ కోసం ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసాము అని రైతుకు కావలసిన పి.ఎం.డి.ఎస్ కిట్లు, పచ్చిరొట్ట ఎరువులుకు కావాల్సిన జనము, జీలుగా విత్తనాలు సిద్ధముగా ఉంచుతున్నాము అని, డ్రిప్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆధార్ ఖాతా లింక్ సమస్యతో డబ్బులు పడకుండా ఉంటే రెవెన్యూ శాఖ సిబ్బందిని సంప్రదించి పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు వలరాజు యాదవ్ మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వం అని రైతులను ప్రభుత్వం అన్ని వేళల అదుకుంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పశుసంవర్ధనశాఖ, వ్యవసాయశాఖ వారు, రైతులు పాల్గొన్నారు.

# రహదారిని మూసివేత - రాకపోకలు ఇబ్బంది




**త్రిపురాంతకం, మార్చి, 16,ప్రభాతావార్త**
మండలంలోని పాత అన్న సముద్రం గ్రామంలో నివాసం ఉంటున్న దాసరి వెంకటప్పయ్యను తన ఇంటికి వెళ్లేందుకు వెళ్లే పురాతనమైన రహదారిని తన ఇంటి ప్రక్కలవారే మూసివేసి తనఇంటి తన ఇంటి రాకపోకలకు అంతరాయం కలిగించి తమకు ఇబ్బంది కలిగిస్తున్నారని వెంకటప్పయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంకటప్పయ్యకు ప్రత్యర్ధి పంపసాని సుబ్బయ్య కుమారుడు అంకారావు ఈ రహదారిని వెంకటప్పయ్యకు రాకపోకలకు వీలు కలిగించవద్దని అలా చేస్తే పురుగుమందు తాగుతానని బెదిరించి వాట్సాప్‌లో సమాచారం పెట్టిన విషయం పాఠకులకు విధితమే. దీనిపై పోలీసులు విచారణ జరపగా ఈ రహదారి గ్రామకంఠమని రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేదని పోలీసులు విచారించి రహదారి ఏర్పాటు చేశారు. అందుకు వ్యతిరేకించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు అయినప్పటికీ రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ఇబ్బంది కలిగిస్తున్నారని ఈ విషయంలో రెవెన్యూ, పోలీసు అధికారులు తమ ఇంటికి వెళ్లేందుకు రాకపోకల రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు వెంకటప్పయ్య విజ్ఞప్తి చేశారు.

# సత్యవోలు, ఎడవల్లిలో రైతన్న మీకోసం

## - (రైతన్న మీకోసంలో ఏవో మహబూబ్ బాషా)



**రాచర్ల, మార్చు 16,ప్రభాతావార్త**
మండలంలోని సత్యవోలు, ఎడవల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాష మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే అధిక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్ సీజన్లో గిట్టుబాటు ధర అధిక దిగుబడి ఇచ్చే పంటలకు ప్రోత్సహిస్తున్నామని రైతులు ఆలోచించాలన్నారు. భద్రత డిమాండ్ ఆధారిత పంటలు ఫుడ్ ప్రాసెసింగ్ అగ్రిటెక్ ప్రభుత్వ మద్దతు ఈ ఐదు సూత్రాల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేసి వాటి ఆధారంగా పంటల సాగుపై మొగ్గు చూపేలా రైతులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం సంకల్పించిందని,ఈ కార్యక్రమం అందుకే నిర్వహిస్తున్నామన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని రైతులకు తెలిపారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ డబ్బులు జమకాని వారిజాబితాను ప్రభుత్వానికి నివేదించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత, ఏవోఏ రామేశ్వరి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటుకు టీకా వేయించండి

## - (పశు వైద్యాధికారి హరిబాబు)



**రాచర్ల, మార్చి 16 ,ప్రభాతవార్త**
పశువుల్లో గాలికుంటు వ్యాధిని నివారించేందుకు టీకా వేయించాలని రాచర్ల పశు వైద్యాధికారి డి.హరిబాబు అన్నారు. జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాచర్లలో పశువులకు టీకా వేసే కార్యక్రమం చేపట్టారు నాలుగు నెలల వయసు పైబడిన నల్ల మరియు తెల్ల పశువులన్నిటికీ ఈ టీకాలను ఉచితంగా ఇళ్ల వద్దకే వచ్చి అందిస్తామని అన్నారు. వ్యాధి సోకిన జ్వరం ఉన్న వాటికి కాకుండా మిగిలిన పశువులన్నింటికీ టీకా వేయవచ్చని వ్యాధులకు గురైన వాటికి తర్వాత వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 16 నుండి ఏప్రిల్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పది పరీక్షలకు నలుగురు గైర్హాజరు

**రాచర్ల, మార్చి 16 ప్రభాతవార్త**
పదవ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలకు గాను 394మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా వారిలో నలుగురు విద్యార్థులు హాజరు కాలేదని తెలిపారు ఆకవీడు పరీక్ష కేంద్రంలో 80మంది విద్యార్థులకు 79మంది రాచర్ల జడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 155విద్యార్థులకు గాను 153 మంది ఆదర్శ పాఠశాల/కళాశాల పరీక్ష కేంద్రంలో 159కి గాను 158 మంది హాజరైనట్లు తెలిపారు

**పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ :**
మండల కేంద్రమైన రాచర్ల జడ్పీహెచ్ఎస్ ఆదర్శ పాఠశాల/కళాశాల పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు.పరీక్షలు ప్రశాంతంగా జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

# జంగంగుంట్ల గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## - ముగ్గురు మృతి, ఆరుమందికి తీవ్రగాయాలు - మెరుగైన వైద్యం కొరకు నంద్యాలకు తరలింపు







**కంభం, మార్చి 16 ప్రభాతవార్త**
కర్ణాటకలో ఒకే ప్రాంతానికి చెందిన వారు శ్రీశైలంకు స్వామివారి దర్శనానికి వెళ్ళి తిరిగి సంతోషంగా వస్తున్న సందర్భంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, 6 మందికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం కంభం సమీపంలోని జంగంగుంట్ల గ్రామ సమీపంలో జరిగింది. అందిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కు చెందిన 12 మంది తుఫాను వాహనంలో స్వగ్రామం నుంచి శుక్రవారం బయలుదేరి మార్గమధ్యంలో వివిధ దేవాలయాలను దర్శించిన అనంతరం ఆదివారం సాయంత్రం శ్రీశైలం చేరుకున్నారు. సోమవారం ఉదయమే శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం మహానందిలో శివయ్యను దర్శించుకునేందుకు ఉల్లాసంగా బయలుదేరారు. జంగంగుంట్ల గ్రామ సమీపంలోకి రాగానే శ్రీశైలం నుంచి వస్తున్న కర్ణాటక వాసులు తుఫాను వాహనం, కడప జిల్లా పోరుమామిళ్ళ నుంచి అరటికాయల లోడుతో నల్గొండ జిల్లా హలియాకు వెళుతున్న మినీ లారీ ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో తుఫాను వాహనంలో ఉన్న గౌరవ్ షాహు (41), ఆనంద రాజ్ సింగ్ (60), అజిత్ షాకూర్ (25) లు అక్కడికక్కడే మరణించగా, లలిత, సుభాని, సూరత్ ,డ్రైవర్ స్నేహిత్ కు తలలు పగిలి ,కాళ్ళు విరిగాయి. తీవ్రంగా గాయపడిన వారిని కంభం ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లలో నంద్యాల వైద్యశాలకు తరలించారు.తుఫాను వాహనంలోవున్న భక్తులు మల్లికార్జున్, సాధన, పృధ్వీరాజ్, కస్తూరి ,యతీష్ ఎటువంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ఈ ప్రమాదం మార్కాపురం పరిధిలో జరిగిందని మరణించిన వారిని మార్కాపురం వైద్యశాలకు తరలించినట్లు కంభం పోలీసులు తెలిపారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచిత చల్లని మంచినీరు పంపిణీ



**కంభం, మార్చి 16,ప్రభాతవార్త**
కంభం పట్టణంలో సోమవారం నుండి ప్రారంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు, కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని మినరల్ వాటర్‌ను పంపిణీ చేస్తున్నట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తన్నీరు బాల రంగారావు చెప్పారు. కంభం పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలకు, పరీక్షలు పూర్తయ్యేంతవరకు, మంచినీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమతో పాటు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్, డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, సర్వీస్ ప్రోగ్రామ్స్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జాకీర్ హుస్సేన్, క్లబ్ కార్యదర్శి, సిరిగిరి వెంకటరావు, కోశాధికారి, పేర్లి గుండయ్య, సభ్యులు, లాయర్ మొగల్ మహబూబ్ బేగ్, నరాల ఈశ్వర్ రెడ్డి ఆర్థికంగా సహకరిస్తున్నారని తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ మంచినీటి పంపిణీ కార్యక్రమంలో, అర్ధవీడు మండల విద్యాశాఖ అధికారి ఎం. లక్ష్మీ నాయక్, కంభం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి అమూల్య, ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వంటగ్యాస్‌పై నిఘా కట్టుదిట్టం అక్రమ నిల్వలపై కఠిన చర్యలు

## - జెసి శ్రీనివాసులు



**మార్కాపురం, మార్చి 16, ప్రభాతవార్త**
జిల్లాలో వంటగ్యాస్ కొరత లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడా ఎల్పిజీ సిలిండర్ల నిల్వ సిద్ధంగా ఉందన్నారు. గ్యాస్‌ను అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించే వారిపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మండల స్థాయిలో గ్యాస్ సరఫరాపై నిఘా, పర్యవేక్షణకు అధికారులను కేటాయించినట్లు తెలిపారు. గ్యాస్ కొరతకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జెసి శ్రీనివాసులు వివరించారు.

# ఇది రైతు ప్రభుత్వం

## - బుడ్డపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల




**మార్కాపురం, మార్చి 16, ప్రభాతవార్త**
రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఇదే అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో నేరుగా మమేకమయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో విడత ఇంటింటి సర్వేను అధికారులు మళ్లీ చేపడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకుని, వాటిని నమోదు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని చెప్పారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇటీవలే మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ పొలాల్లో పంట మార్పిడి విధానాలను పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. పంటల మార్పిడి ద్వారా దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు భూసారానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా కావడంతో ఈ ప్రాంత ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తాయని, ఇక వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి చిరస్మరణీయం

## - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**మార్కాపురం, మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్బంగా సోమవారం మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేపట్టి తెలుగు ప్రజల ఆకాంక్షలకు నాంది పలికారని అన్నారు. తెలుగు వారికోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని, ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడని పేర్కొన్నారు.ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రేరణగా నిలిచిన పొట్టి శ్రీరాములు గారి పోరాటస్ఫూర్తి నేటి తరాలకు కూడా ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన సేవలను, త్యాగాన్ని ప్రజలు మరువరని తెలిపారు. సమాజం కోసం, భాష కోసం, ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పోరాడిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో మున్సిపల్ ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శం - సబ్‌కలెక్టర్

## - కందుకూరులో 125వ జయంతి వేడుకలు



**కందుకూరు మార్చి 16, ప్రభాతవార్త**
పదవీకాంక్షలేకుండా నిస్వార్ధ ప్రజాసేవలో ప్రాణాలు సైతం తృణప్రాయంగా వదిలిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ పొట్టి శ్రీరాములు అని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ అన్నారు.సోమవారం కందుకూరులో ప్రముఖ సంఘసంస్కర్త దివంగత పొట్టి శ్రీరాములు 125 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన పెద్దబజారులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.తొలుత సబ్‌కలెక్టర్‌తోపాటు పలువురు తెదేపా నేతలు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న సంకల్పంతో ఆయన చేపట్టిన ఉద్యమం చిరస్మరణీయమన్నారు. 1952 అక్టోబరు 19న మద్రాస్‌లో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు.ఈ నేపద్యంలో చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షలో 58రోజులుకి ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. బాధ్యతాయుతమైన పదవుల్లో లేనప్పటికిని ప్రజాసేవే పరమావదిగా ఆయన ప్రజలకోసం తన జీవితాన్నే ఫణంగా పెట్టారని అన్నారు.ఆయన జీవితం నేటి నేతలకు స్పూర్తిదాయకమన్నారు. టీడీపీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగానికి చిహ్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో 58అడుగుల కాంస్యవిగ్రహాన్ని,స్మృతివనాన్ని ఏర్పాటు చేశరన్నారు. వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ఆయన జీవితం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్యనేత మురారిశెట్టి వెంకట సుధీర్,డాక్టర్ మల్లికార్జున, మురారిశెట్టి శ్రీకాంత్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి షేక్‌రఫీ,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,గొంది నరసింగరావు,బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు,నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు వేణుతోపాటు పలువురు కూటమినేతలు పాల్గొన్నారు .

# చీరెలు పంపిణీలో సాయిబాబా సొసైటీ



**కందుకూరు మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ పోకూరి సుప్రజ,సుబ్రమణ్యందంపతుల సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లోని పేద మహిళలకు చీరలు అందచేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అమరజీవి ఆంధ్రులకు చేసిన త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండలం ఆర్యవైశ్య అధ్యక్షుడు కోటకిషోర్,కందుకూరు అధ్యక్షుడు తటవర్తి శివన్నారాయణ, పబ్బిశెట్టి పవన్ కుమార్, వేమూరి సుధాకర్‌రావులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా శిక్షార్హం - చుండిలో సూపర్‌వైజర్ సునీత



**కందుకూరు మార్చి 16, ప్రభాతవార్త**
కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలంలోని చుండి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ 20రోజుల కార్యక్రమంలో భాగంగా మాతాశిశు సంక్షేమపథకాలపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.అమ్మాయికి 18 సంవత్సరాలు,అబ్బాయికి 21 సంవత్సరం నిండకుండా వివాహం చేయకూడదన్నారు.ఇందుకు బిన్నంగా వ్యవహరిస్తే సంబందిత సమాచారం అంగన్‌వాడీ సిబ్బందికి తెలియచేయాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏఎన్ఎం లావణ్య మాట్లాడుతూ గర్బాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ నిమిత్తం 14,15ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వాక్సిన్ అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.మహిళా పోలీస్ జ్యోత్స్న,వెల్ఫేర్ అసిస్టెంటు సుప్రజలు మాట్లాడుతూ పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ టి.శిరీష, ఆశవర్కర్ వరమ్మ,అంగన్వాడి సిబ్బంది జ్యోతి,రాజ్యలక్ష్మితోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయం - వైసీపీ నేతలు

## - వైసీపీకార్యాలయంలో పొట్టిశ్రీరామలు జయంతి



**కందుకూరు మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు త్యాగనిరతి చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. సోమవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను నిర్వహించారు. వైసీపీ కందుకూరు ఇన్‌చార్జీ బుర్రా మధుసూధన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు నేతలు పాల్గొన్నారు. స్వర్గీయ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఆయన జీవితాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్‌లు మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రసాధనకోసం ఆయన ప్రాణాలు సైతం అర్పించినట్లు తెలిపారు.పోరాటంలో బాగంగా ఆయన ఆనాటి రాజదాని మద్రాసులో 58రోజులుపాటు ఆమరణదీక్ష చేపట్టారన్నారు.చివరకు మొక్కవోని దీక్షలో తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు.ఎటువంటి పదవిలో లేకపోయినప్పటికిని తెలుగు ప్రజల శ్రేయస్సుకోసం ఆయన ప్రాణాలు సైతం పణంగా పెట్టినట్లు మనోహర్ వివరించారు.ఆశయ సాధన కోసం ఆయన చూపిన పోరాట పటిమ స్పూర్తి యువతరానికి ఎంతో ఆదర్శనీయమన్నారు.ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం సామాజిక న్యాయ సాధకుడు జగనన్న స్పూర్తితో రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవటానికి తిరిగి జగనన్న రాజ్యం సాధించుకొనుటకు నాయకులు కార్యకర్తలు పని చేయాలని కిషోర్‌తోపాటు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,మనోహర్ తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య,సీనియర్ నేతలు గణేశం గంగిరెడ్డి,బద్దిపూడి జయరావు,రాష్ట్ర ఇంటలెక్చువల్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి,వివిధ హోదాల్లోగలనేతలు కందగడ్డల వెంకటేశ్వర్లు, నాగసూరి శ్రీనివాసులు,కానాల శివప్రసాద్, దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి,షేక్ రహీం,షేక్ మస్తాన్,కొత్తగొర్ల వసంతలక్ష్మి,దేవరకొండ ఆదిలక్ష్మి,తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి1 6, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో సోమవారం నాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద గల పొట్టి శ్రీరాములు , గాంధీజీ విగ్రహాలకు వీరు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్‌లు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు,గ్రంధి లక్ష్మీ ప్రసాద్‌రావు,వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు శిఘాకొల్లి సత్యానారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ గౌరవ అధ్యక్షురాలు జి.సులోచన, వాసవి క్లబ్ సెక్రటరీ శిఘాకొల్లి రాజేష్, కోశాధికారి పామిడి సుధాకర్, వాసవి మహిళా క్లబ్ స్కెటరీ శిఘాకొల్లి జయశ్రీ, వాసవి మహిళా మాజీ అధ్యక్షులు జి.వెంకట లక్ష్మీ, ఎస్.విజయలక్ష్మీ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పాదర్తి గిరి, వాసవి క్లబ్ ఆర్యవైశ్య నాయకులు జి.కృష్ణమూర్తి, కే.కోటేశ్వరరావు, ఎం.మారుతిరావు, వేమా శ్రీను, నల్లమల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అభ్యున్నతకు పొట్టి శ్రీరాములు చేసిన సేవలను వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు ఈ సందర్భంగా కొనియాడారు.

## ఆర్టీసి డిపోలో ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**మార్కాపురం టౌన్, మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలను మార్కాపురంఆర్టీసి డిపో నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. మార్కాపురం జిల్లా ఎపిఎస్ఆర్టీసి మార్కాపురం డిపో మేనేజర్ టి.లావణ్య పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం 55 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి 56వ రోజు ప్రాణాలు అర్పించిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. మార్కాపురం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జనార్ధనరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినప్పుడు ఆయన దీక్ష గురించి ఎవరూ పట్టించుకోలేదన్నారు.ఆ సమయంలో మహాత్మాగాంధీ,టంగుటూరి ప్రకాశం పంతులు మరియు గాన గంధర్వులు ఘంటసాల సంఘీ భావాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి, గ్యారేజి అసిస్టెంట్ ఇంజనీరు రమేష్ బాబు, డీఎం ఆఫీస్ సిబ్బంది ట్రాఫిక్ మరియు గ్యారేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి..



**మార్కాపురం టౌన్, మార్చి 16, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. జిల్లాలోని తిప్పాయపాలెం సమీపంలో అరటికాయల లోడుతో వెళ్తున్న లారీ, జీపు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.వారు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతులు కర్ణాటకకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం



**సింగరాయకొండ, మార్చి 16, ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు సోమవారం సింగరాయకొండలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల, స్మార్ట్ జెన్ హై స్కూల్, భాష్యంహై స్కూల్‌లను పరీక్షా కేంద్రాలుగా అధికారులు కేటాయించారు.ఈ పరీక్షలకు మొత్తం 820 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, అందులో 817 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసినట్లు తహసీల్దార్ రాజేష్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్లను సరిచూసుకొని వారికి కేటాయించిన గదులకు వెళ్లారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీంతో మొదటి రోజు పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాయి.

## పొట్టి శ్రీరాములు గాంధీజీ విగ్రహాల దిమ్మెలు మరమ్మత్తులు చేపట్టిన పోలీసు, పంచాయతీ బృందం



**సంతనూతలపాడు, మార్చి 16, ప్రభాతవార్త**
సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో గుర్తు తెలియని వాహనం ఢీకొని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల బేస్ దిమ్మెలు దెబ్బతిన్నాయి. దీనిపై సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శ్రీఘ్ర మరమ్మత్తులు చేపట్టారు. దీనిపై ఎస్సై అజయ్‌బాబుకు సమాచారం రావడంతో తక్షణమే మరమ్మత్తులు నిర్మాణాలు పక్రియను ప్రారంభించారు. పలువురు పోలీసు, పంచాయతీ రాజ్ సేవలను ఈ సందర్భంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి

**- కనిగిరిలో నివాళులర్పించిన వాసవి క్లబ్ సభ్యులు - చలివేంద్రం ఏర్పాటు**




**కనిగిరి, మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం కనిగిరి పట్టణంలోని రామాలయం ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి వాసవి వీకేఎస్‌పీ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి వీకేఎస్‌పీ క్లబ్ అధ్యక్షుడు రాచపూటి వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు దేవకి సత్యవతి, కార్యదర్శి కందుకూరి మహాలక్ష్మి, కోశాధికారి పాల్వాది జయరాం చంద్ర, ఐఈసీ ఆఫీసర్ వెలుగూరి వెంకట చంద్రశేఖర్, సెక్రటరీ పీసీవీ సుబ్బయ్య, జడ్‌సీ వనమా వెంకటేశ్వర్లు, కనమర్లపూడి లక్ష్మీ మోహన్ తదితరులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం ఎప్పటికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# కమీషనర్ శ్రీధర్ దృష్టికి రోడ్డు సమస్య

**- ప్రజల ఇబ్బందులను వివరించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి**



**కనిగిరి, మార్చి 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణ మున్సిపాలిటీ కమీషనర్ శ్రీధర్‌కు 10వ సచివాలయ పరిధిలోని 16వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు వెన్న శ్రీనివాసరెడ్డి వాట్సప్ ద్వారా రోడ్డు సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మందిరం బజార్, కాశిరెడ్డి బజార్ నుంచి కందుకూరు రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డు మధ్యలో గతంలో వేసిన కాంక్రీట్ విరిగి పెద్ద గుంత ఏర్పడినట్లు ఆయన తెలిపారు. ఈ గుంతలో అనేక సార్లు కార్లు, ద్విచక్ర వాహనాల టైర్లు ఇరుక్కొని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇటీవల కమీషనర్ శ్రీధర్ వార్డు పర్యటనకు వచ్చిన సందర్భంగా ఈ ప్రదేశాన్ని చూపించగా, పరిస్థితిని పరిశీలించి వెంటనే కొత్త కల్వర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని, అందువల్ల మరోసారి వాట్సప్‌లో సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు వెన్న శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు ప్రమాదకరంగా మారిన ఈ గుంతను వెంటనే తొలగించి కొత్త కల్వర్టు నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆయన కోరారు.

## 58 చిత్రపటాలతో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహణ



**కనిగిరి, మార్చి 16, ప్రభాతవార్త**
త్యాగానికి ప్రతీక అయిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల నిరాహార దీక్షను స్మరించుకుంటూ 58 చిత్రపటాలను ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా నివాళులర్పించారు. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతిలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా నాయకులు, అధికారులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో పొట్టి శ్రీరాములు జయంతి

**- విగ్రహానికి నివాళులర్పించిన శ్యామల కాశిరెడ్డి**



**కనిగిరి, మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఒంగోలు నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచ్ల జనార్ధన్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్ధనలకు పూర్తి సదుపాయాలు కల్పించాలి

**- ఈద్గా పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**




**కనిగిరి, మార్చి 16, ప్రభాతవార్త**
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ నిర్వహించే ఈద్గా ప్రాంగణాన్ని సోమవారం కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. రానున్న రంజాన్ ప్రార్ధనలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రార్ధనలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ద్విచక్ర వాహనాల పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని, ప్రార్ధనలు నిర్వహించుకునేందుకు అనుకూలంగా నీడ వసతి ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, రోషన్ సంధాని, షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన



**నాగులుప్పలపాడు, మార్చి 16, ప్రభాతవార్త**
రైతు సేవ కేంద్రం నందు జరుగు రైతన్న మీ కోసంవారోత్సవాలు కార్యక్రమం పంచ సూత్రాలను బి.నిడమానూరు,పోతవరం గ్రామాల లో ఉద్యాన సహాయ సంచాలకులు గోపిచంద్ సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులతో నీటి లభ్యత, నీటి నిల్వ పద్ధతులు, వాతావరణ ఆధారిత పంటలు, డిమాండ్ ఉన్న పంటలు వేయుట, మద్దతు ధర కల్పించడం, ఫుడ్ ప్రాసెసింగ్ విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంపై అవగాహన, సేంద్రియ వ్యవసాయం మీద అవగాహన, కరువు నివారణ పద్దతులు, పంటలు వేయుట మీద వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి డి.సంధ్య, గ్రామ టీం వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**- మండలంలో ఏడు పరీక్షా కేంద్రాలు 933 మంది విద్యార్ధులు**



**యర్రగొండపాలెం, మార్చి 16, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు ఎలాంటిలోటుపాట్లు లేకుండా సజావుగా జరిగినట్లు ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. యర్రగొండపాలెం మండలం పరిధిలో 933 మంది విద్యార్ధులు హాజరు కావాల్సి ఉండగా, 927 మంది పరీక్షలకు హాజరయ్యారని, 6 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వీరి కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మార్చి 14 మొదలు ఏప్రిల్ 15 వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పట్టణంలోని 7 పరీక్ష కేంద్రాలకు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లుగా రమేష్‌బాబు, నాగరాణి, బాలు నాయక్, శ్రీనివాసరావు, ఖుర్షీద్ బేగం, శ్రీనివాస్ వ్యవహారించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**అద్దంకి, మార్చి 16, ప్రభాతవార్త**
అద్దంకి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125 జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అద్దంకిలోని పట్టణ ఆర్యవైశ్య పుర ప్రముఖులు, రీజనల్ చైర్మన్ తమ్మన శ్రీనివాసరావు,క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ వివి ఆదినారాయణ,వాసవిక్లబ్ సెక్రటరీ కుందా బాలాజీ, రఘురామగుప్తా, ఉడత్తు సురేష్, శివ, కనమర్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వనితా క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
వాసవి వనితా క్లబ్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి,సునీత, సుజాత అద్దంకి వారి ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు 125 జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఊటుకూరు ఉమా అన్నపూర్ణ ఇంటి వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెయిన్ రోడ్ లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం పొట్టిశ్రీరాములు జయంతిసందర్భంగా రామకోటేశ్వరరావు, ఉమా అన్నపూర్ణ, శ్రీదేవి భూదేవి మాధవ స్వామి గుడిలోకి సంబంధించి నిత్య ప్రసాదాలు తయారు చేయటానికి ఒక బస్తా బియ్యం, స్వామివారి గారెలు, అప్పాలు తయారు చేయడానికి బటర్‌ప్లై గ్రైండర్ అందజేశారు. మరొక స్పాన్సర్ అమర వెంకటేష్ ఒక మహిళకి జీవనోపాధి కోసం గంగాభవానికి కుట్టు మిషన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తమ్మన శ్రీనివాసరావు, అయితరాజా,కొల్లిపర లావణ్య,ఉడత ఆదినారాయణ, బాలాజీ, నాగరాజు, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరకొండలో ముఖమండప దాతలకు ఘన సత్కారం

**-100 పైగా దాతలు హాజరు**





**అద్దంకి, మార్చి 16, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి దేవస్థాన ముఖమండప నిర్మాణానికి లక్ష రూపాయలు పైన విరాళము ఇచ్చిన దాతలకు గుర్తింపు కార్డు, స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో 100 మందికిపైగా దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు , పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు, సభ్యులు నూతి ప్రసాదు, ఆకుల కోటేశ్వరమ్మ ,ఏల్చూరి వెంకటనారాయణమ్మ, గొర్రెపాటి పద్మజ ,అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్ బాబు, అర్చక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహా అవిష్కరణలో అద్దంకి నేతలు



**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవిష్కరించారు. ఆయన 125వ జయంతి సందర్భంగా 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఆర్యవైశ్య సంఘ నేతలు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.అదే విధంగా ఆర్యవైశ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, హాజరుఅయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో స్వచ్ఛభారత్ డైరెక్టర్ చిన్నిలక్ష్మి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, మామిడి రాంబాబుతోపాటు పలువురు ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

## నేడు కుంకుబాడులో సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
అద్దంకి మండలం కుంకుబాబు విద్యుత్ ఉపకేంద్రం మరమ్మత్తు నిర్వహణ కొరకు మంగళవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. దామోదరం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నేపద్యంలో కుంకుబాబు, రాళ్ళపల్లి, మోదేపల్లి, ధేనువకొండ, కొటికలపూడి, వేణుగోపాలపురం, తిమ్మారెడ్డి పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్‌శాఖకు సహకరించారు. ఆయన కోరారు.

## నేడు చింతలపూడి పర్యటన

**అద్దంకి, మార్చి 16, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మంగళవారం ఉదయం 11.30గంటలకు సింగరకొండలోని వేమారెడ్డి సేవాసమితి రెడ్ల సత్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ కార్యలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**అద్దంకి, మార్చి 16, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్షణ చేసి తెలుగువారికోసం ఆత్మార్పణ చేసిన పొట్టిశ్రీరాములు బౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన ప్రాణత్యాగం ప్రతి తెలుగువారు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, కొత్తమాసు నాగరాజు, గురునాదం వెంకటేశ్వర్లు, గ్రంధిరామారావు, తమ్మన శ్రీనివాసరావు, జువ్వాజి నాగమల్లి, మారెడ్డి శ్రీనివాసరెడ్డి,వాసిపల్లి అంజిరెడ్డి,జాగర్లమూడి అశోక్, కొర్రపాటి భాను, మోషేబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాయిపాలెంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**యర్రగొండపాలెం, మార్చి 16, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలం నర్సాయిపాలెం గ్రామంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయాధికారులతో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబు సోమవారం ప్రారంభించారు. రైతులు పండించిన కందులు, గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తెచ్చి అమ్ముకుని లబ్ది పొదాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వెంకట రమణ, ఏవో నీరజా, మండల పార్టీ అధ్యక్షులు వెంగరెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనివాసరావు, కాపు నాయకులు తోటా మహేష్ నాయుడు, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశినేనిపల్లి మల్లిఖార్జునలతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20వ తేదీ నాటికి 100 శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా పని చేయాలి

**నాగులుప్పలపాడు, మార్చి 16, ప్రభాతవార్త**
నిడమానూరు గ్రామ పంచాయతీ నందు క్యూ ఆర్ కోడ్ స్కానర్ ద్వారా ఇంటి పన్ను చెల్లించిన ఇంటి యజమానికి ఆన్‌లైన్ రసీదు అందజేస్తున్న ఎంపీడీవో తేళ్ల రవికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి గుర్రాల రత్నకుమార్, బిల్ కలెక్టర్ బోడపాటి శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామం సిబ్బంది. నిడమానూరు నందు 1772 అసెస్మెంట్స్ గాను 909 నుండి పన్ను 16.79 లక్షలకు గాను 11.55 లక్షలు 68.79 శాతం వసూళ్లు చేశారు.ఈ సందర్భంగా పన్ను 20వ తేదీ కల్లా 100 శాతం చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలకు 8 మంది గైర్ హాజరు



**అద్దంకి, మార్చి 16, ప్రభాతవార్త**
అద్దంకిలో సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షలకు 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ కేవి.శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం ఐదు సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు.1069 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 1061 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు .

# ఘనంగా అమరజీవి 125వ జయంతి వేడుకలు



**కొరిసపాడు ,మార్చి 16,ప్రభాతవార్త**
అమరజీవి,త్యాగశీలి,పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన కొరిసపాడులో సోమవారం నాడు అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల సమావేశాల హాలులో కొరిసపాడు తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో ఆర్ ఎం రాజ్యలక్ష్మిలు,అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల విధానంలో భాగంగా నాటి మద్రాసు నుంచి ప్రత్యేక తెలుగు రాష్ట్ర విభజన కోరుతూ 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన ప్రాణ త్యాగంతో కేంద్రంకదలి తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. ఆయన అడుగుజాడల లో నడుస్తూ ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలందరూ పాటుపడాలంటూ పిలుపునిస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల పి ఆర్ ఏ ఈ ఎం,వి,ప్రసాద్ రావు,మండల ఏవో శోభారాణి లతోపాటు ఎంపీడీవో రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ జీవి సుబ్బారెడ్డి



**కొరిసపాడు , మార్చి 16,ప్రభాతవార్త**
మండల తహసీల్దార్ జి.వి.సుబ్బారెడ్డి ఎంఈఓ పున్నయ్యతో కలసి మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం పరిశీలించారు. మేదరమెట్ల లోని సెయింట్ ఆర్నాల్డ్స్ హై స్కూలులో పరీక్షలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మేదరమెట్ల లోని సెయింట్ ఆర్నాల్స్ హైస్కూల్లోను, రావినూతల జడ్పీ హైస్కూల్లోనూ మొత్తం 440 మంది విద్యార్థులకు గాను 436 మంది పరీక్షలకు హాజరై పరీక్షలు రాసినట్లు తెలియజేశారు.నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగునీరు తో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేటందుకు మేదరమెట్ల ఎస్సై షేక్ మొహమ్మద్ రఫీ కొరిసపాడు ఎస్ఐ సురేష్ బాబులు బందోబస్తు ఏర్పాటు చేశారని తెలియజేశారు.

## మండలంలోని గ్రామాలలో వ్యవసాయశాఖ రైతన్న మీకోసం కార్యక్రమం



**కొరిసపాడు , మార్చి 16, ప్రభాతవార్త**
మండలంలోని మేదరమెట్ల గ్రామంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులకుమండల వ్యవసాయశాఖ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు పంచ సూత్రాల గురించి ,పిఎండిఎస్ కిట్స్ గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు బి.ఇఫ్రాయం ,ఏవో ఎస్ రామ మోహన్ రెడ్డి,రైతు సేవా సిబ్బంది తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల జయంతి ఉత్సవాలు



**అద్దంకి , మార్చి 16,ప్రభాతవార్త**
పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అమరజీవి 125వ జయంతి ఉత్సవాలను రోటరీ క్లబ్ వారు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమరజీవి విగ్రహానికి పూలమాల వేసినివాళి అర్పించారు.ఈ సందర్భంగా రోటరీ కార్యదర్శి అళహరి హరి ప్రసాద్ మాట్లాడుతూ అమరజీవి ఆత్మార్పణ వలనే ఆనాడు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మిగతా భాషా ప్రయుక్త రాష్ట్రాలు కూడా ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరకొండ పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు, తమ్మన శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, గూడా మహాలక్ష్మి రెడ్డి, మన్నం త్రిమూర్తులు సంకా సుబ్రహ్మణ్యం (బాబు )తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్‌లో వైసిపి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పిలుపు మేరకు అద్దంకి వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.అనంతరం కేక్ కటింగ్, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అద్దంకి వైఎస్ఆర్సీపీ నాయకులు కాకాని రాధ కృష్ణమూర్తి, ఉడత్తు సురేష్, మోటుపల్లి శివరామకృష్ణ ప్రసాద్, కనమర్లపూడి శ్రీనివాసరావు, రఘురామగుప్తా, పాదయాత్ర రోశయ్య, రామకోటి,సుధాకర్‌రెడ్డి,నాయుడు,వివిధహోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్యలు నివాళి



**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి అద్దంకి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 125వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్వచ్ఛభారత్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు,టిడిపి సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, కురిచేట్టి చిన్ని,ప్రసాద్, చామర్తిశ్రీను, అయితా సత్యం, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, వాసు,మామిడి రాంబాబు తదితరులు పొట్టి శ్రీరాములుకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

**- పాలకమండలి చివరి సమావేశంలో 66 అంశాలు**

**- పదవీ కాలం ముగుస్తున్న పాలకమండలికి కమీషనర్ సత్కారం**

**- నేటితో మున్సిపల్ పాలకమండలి పదవీకాలం ముగింపు**




**అద్దంకి, మార్చి 16,ప్రభాతవార్త**
అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన సోమవారం జరిగింది. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరిచిన 66 అంశాలపై సమావేశంలో చర్చించారు. అభివృద్ధి అంశాలన్నింటినీ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. మంగళవారంతో కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల గడువు ముగుస్తున్న నేపథ్యంలో కమిషనర్ రవీంద్ర చైర్ పర్సన్ ఎస్తేరమ్మ ను, కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిది

**- ఆయన స్పూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి**

**- వీక్షణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి**



**యర్రగొండపాలెం, మార్చి 16, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో ప్రారంభం చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ వీక్షిణం కార్యక్రమాన్ని అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీక్షిణం ద్వారా మాట్లాడుతూ అమరజీవి పొటిన పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిదని, తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ముఖ్యంగా యువత ఆయన స్పూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ సుబ్బారావు, టీడీపీ అధ్యక్షులు వెంగరెడ్డి, పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున, మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, తోటా మహేష్ నాయుడు, వేగినాటి శ్రీను, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

